GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 06-12-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ప్రచార జోరు

- వాట్సప్ వేదికగా ప్రచార జోరు
- కుల సంఘాలతో సంప్రదింపులు
- యువతను ఆకట్టుకునే ప్రయత్నంలో అభ్యర్థులు

క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి

గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ఇప్పుడిప్పుడే జోరందుకుంటోంది. గ్రామాలు, వార్డుల వారీగా ఎవరికి వారు సమూహాలను ఏర్పాటు చేసుకుని ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకట్టుకోవడానికి వాట్సాప్ వేదికగా తమ సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి వాట్సాప్ గ్రూపులు, స్టేటస్‌లు, వీడియోలు వంటివాటిని విస్తృతంగా వాడుతూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి ఓటర్లకు నేరుగా సందేశాలు పంపిస్తూ ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. చాలా వరకు గ్రామాల్లో, మండల కేంద్రాల్లో యువత, ప్రజలు వివిధ పనులు, ఉద్యోగరీత్యా ఉదయం వెళ్లి సాయంత్రం లేదంటే రాత్రి సమయాల్లో తిరిగి ఇళ్లకు వస్తున్నారు. దీంతో వారిని ప్రత్యక్షంగా కలిసే పరిస్థితి ఉండదు. ఈ తరుణంలో చాలా మంది అభ్యర్థులు తమకు అనుకూలంగా ఉన్న వారిని వాట్సాప్ గ్రూపుల్లో చేర్చి ప్రచారాలను చేపడుతున్నారు.

2లో



## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పటిష్ఠ భద్రత

- భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్
- ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా పత్యేక స్థలాలు ఏర్పాటు



8లో

## ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలి

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ జల్‌పల్లి ఓల్డ్ విలేజ్‌లో యాదగిరి గురుస్వామి, గణేష్ గురుస్వామిల ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహాపడి పూజలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి వేదమంత్రోచరణలతో స్వామి వారి నామసమర్మణతో అంగరంగ వైభవంగా మహాపడి పూజ నినర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు, అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ పూజల్లో డివిజన్ అధ్యక్షులు పాండుయాదవ్, గురుస్వాములు యాదగిరి గురుస్వామి, రాజు గురుస్వామి, గణేష్‌ముదిరాజ్ గురుస్వామి, శ్రావణ్ స్వామి, లాలూ స్వామి, వెంకట్‌స్వామి, రావుల భాస్కర్, బబ్లూ, మణికంఠ స్వామి, వెంకట్, ఎన్ను శంకర్‌రెడ్డి, అభిలాష్, ప్రణయ్, లడ్డూ, రాకేష్, విశాల్, డివిజన్ పరిధిలోని సన్నిధానం స్వాములు తదతరులు పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమీషనరేట్ బాబ్రీ మస్జిద్ ధ్వంస దినం (బ్లాక్ డే)' నేపథ్యంలో ఆకస్మిక వాహన తనిఖీలు

శాంతి భద్రత పరిరక్షణ, ప్రజల్లో భద్రతా భావన పెంపొందించేందుకే వాహనతనిఖీలు : గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి



2లో

# రామగుండం పోలీస్ కమీషనరేట్ బాబ్రీ మస్జిద్ ధ్వంస దినం (బ్లాక్ డే)' నేపథ్యంలో ఆకస్మిక వాహన తనిఖీలు

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 5 న్యూస్ :** బాబ్రీ మస్జిద్ ధ్వంస దినం నేపథ్యంలో శాంతి భద్రతా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనియా సంఘటనలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలలో భాగంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్ లు ఆధ్వర్యంలో గాంధీ చౌక్, రమేష్ నగర్, తిలక్ నగర్ 5 ఇంక్లైన్, అడ్డంగుంటపల్లి, మార్కండేయ కాలనీ, బస్ స్టాండ్ ప్రాంతంలో ఎస్ఐ లు, స్పెషల్ పార్టీ, సిబ్బంది తో ఆకస్మిక వాహనాల తనిఖీలు నిర్వహించారు. ప్రతి వాహనాన్ని క్షుణంగా పరిశీలించి, ప్రయాణికుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులను పోలీసులు సోదాలు చేసి వివరాలు నమోదు చేశారు. ప్రదేశంలోని ప్రధాన జంక్షన్లు, కాలనీలు, మసీదులు, ముఖ్య మైన ప్రాంతాలు చుట్టుపక్కల కఠిన నిఘా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. శాంతి భద్రత పరిరక్షణ, ప్రజల్లో భద్రతా భావన పెంపొందించేందుకు ఈ వాహనాల తనిఖీ లు నిర్వహించడం జరుగుతుంది అని ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రవీందర్ లు తెలిపారు. ఈ వాహన తనిఖీ లలో ఎస్ ఐ లు రమేష్, భూమేష్, అనూష, స్పెషల్ పార్టీ సిబ్బంది, బ్లూ క్లోట్స్, పెట్రోకార్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వండి గ్రామ రూపురేఖలే మారుస్తా

**-కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎలిమినేటి సత్యనారాయణ**



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఎం.తుర్కపల్లి గ్రామానికి చెందిన ఎలిమినేటి సత్యనారాయణను కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎం తుర్కపల్లి గ్రామ ప్రజలకు,మా అక్క చెల్లెళ్లకు అన్నదమ్ములకు,నేను తుర్కపల్లి గ్రామ సర్పంచిగా పోటీ చేస్తున్నాను,నాకు ఎలాంటి ఆశలు లేవు, తుర్కపల్లి అభివృద్ధే నా ధ్యేయం,తుర్కపల్లి గ్రామానికి సేవ చేయడమే నా కోరిక నా ఆశయం,గ్రామ అభివృద్ధికై పాటుపడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాను.ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికై కృషి చేస్తూ రాబోవు ఐదు సంవత్సరాలు మండలంలోనే తుర్కపల్లి గ్రామాన్ని అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలబెట్టాలని కృత నిశ్చయంతో ఉన్నాను.మీ అందరి సహాయ సహకారాలు, మీ ఆశీర్వాదాలు మాపై ఉంచి మమ్మల్ని గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఆశీర్వదించి,మీ అమూల్యమైన ఆశీస్సులు అందిస్తారని ఆశిస్తున్నాను.ఏ పదవి లేకున్నా గ్రామ అభివృద్ధికై గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఎంతగానో కృషి చేశాను.అధికారం ఉంటే ఇంకెంత గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానో ఒక్కసారి ఆలోచించండి.కాంగ్రెస్ పార్టీ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దిగుతున్నాను, గ్రామ ప్రజలందరూ నాకు సపోర్టు చేసి మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించగలరని కోరుచున్నాను.

# రామగుండం పోలీస్ కమీషనరేట్ బాలికల,మహిళల రక్షణపై అవగాహన కల్పించిన షీ టీమ్ ధైర్యంగా ఫిర్యాదు చేయండి

**షీ టీమ్ మీకు అండ గా ఉంది: షీ టీమ్ ఎస్ ఐ ఉషారాణి**

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 5 న్యూస్ :** రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా గారి ఆదేశాల మేరకు మంచిర్యాల పట్టణంలోని రెవెలేషన్ పాఠశాలలో ఈరోజు మంచిర్యాల షీ టీమ్ ఎస్ ఐ ఉషారాణి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా భద్రత, బాలికల రక్షణ, వేధింపుల నివారణ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు, బాలికలపై జరిగే వేధింపులు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియాలో వేదింపులు, అసభ్య ప్రవర్తనలు వంటి ఘటనలను అరికట్టేందుకు షీ టీమ్ పోలీసులు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు. అత్యవసర సమయం లో డయాల్ 100/112, 181 మహిళా హెల్ప్ లైన్ నెంబర్లను విద్యార్థులు గుర్తుంచుకోవాలని సూచించారు. పాఠశాల నుండి ఇంటికి వెళ్లే మార్గంలో ఏదైనా అనుమానాస్పద వ్యక్తులు, వేధింపులు ఎదురైతే వెంటనే రామగుండం కమీషనరేట్ షీ టీమ్కు నెంబర్ 6303823700, మంచిర్యాల షీ టీమ్ నెంబర్ 8712659385 సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు తెలిపారు. సైబర్ వేధింపులపై బాధపడుతున్న బాలికలు తమ ఫిర్యాదులను పోలీసులకు తెలియజేయాలని, అన్ని రకాల ఫిర్యాదులను గోప్యంగా స్వీకరిస్తామని భరోసా కల్పించారు. సోషల్ మీడియాలో తెలియని




వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్టులు అంగీకరించ కూడదని, వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచించారు. బాలికల భద్రత కోసం రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది. మీలో ధైర్యం, అవగాహన పెంపు మా ప్రధాన లక్ష్యం. ఏ సమస్య అయినా వెంటనే పోలీసులకు తెలియజేయండి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షి టీమ్ ఇంచార్జి ఎస్.ఐ. ఉషారాణి ,షి టీమ్ సిబ్బంది కానిస్టేబుల్ సతీష్, మహిళా కానిస్టేబుళ్లు శ్రీలత,శైలజ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కరస్పాండెంట్ విష్ణువర్ధన్ ,స్కూల్ టీచర్లు మరియు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.




## అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవ సందర్భంగా డెలివరీ మహిళ కి సకాలంలో 14 వ సారి ఏ పాజిటివ్ రక్త దానం చేసిన ఐటిఐ టీచర్

**రక్తదానానికి ముందుకు రండి..**

**కరీంనగర్, డిసెంబర్ 05(క్రైమ్ మిర్రర్):** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ద్వారకామాయి ప్రవేట్ వైద్యశాలలో లావణ్య మొద్దుముపురు గ్రామానికి చెందిన డెలివరీ మహిళకి అత్యవసరంగా ఏ పాజిటివ్ ఫ్రెష్ రక్తం అవసరమని వారి కుటుంబ సభ్యులు గాలిపెల్లి కుమార్ ను సంప్రదించడంతో పెద్దపల్లి లో ఐటిఐ టీచర్ గా విధులు నిర్వహిస్తూన్నా, అనిల్ కుమార్ కి కాల్ చేసి తెలుపగ డ్యూటీ లో పర్మిషన్ తీసుకుని కరీంనగర్ కు వచ్చి సకాలంలో రక్తం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ నాతో పాటు ఆదాయం, లాభాపేక్ష లేకుండా సామాజిక ప్రగతికి సాయం అందించి చేదోడుగా నిలుస్తున్న స్వచ్ఛంద సంస్థలకు-కార్యకర్తలకు సేవామూర్తులందరికీ, నా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. ఒకరి రక్తదానం ముగ్గురుకి ప్రాణదానం ఆరోగ్యంగా ఉన్న ప్రతీ ఒక్కరు 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు రక్తదానం చేయవచ్చు, పురుషులు ప్రతీ మూడు నెలలకు, మహిళలు ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు, అలాగే ప్రతీ 15 రోజులకు (సింగిల్ డోనర్ ప్లేట్ లెట్స్ ) దానం చేయవచ్చు రక్తదానం చేయండి ప్రాణదాతలు అవ్వండి

# ప్రచార జోరు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల ప్రచారంలో తమ ఓటు బ్యాంకులను కూడగట్టడానికి, సామాజిక వర్గాల మద్దతు పొందడానికి కుల సంఘాల నాయకులతో సమావేశమై, వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇస్తూ ప్రచారం చేస్తున్నారు. కొన్ని కుల సంఘాలు తమ సామాజిక వర్గంలో బలమైన పట్టు కలిగి ఉంటాయి, వీరి మద్దతుతో ఎన్నికల్లో విజయం సాధించడం సులభం అవుతుంది. అందుకే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కుల సంఘాల మద్దతు కోసం తాపత్రయపడుతున్నారు. చట్టపరమైన నిబంధనలు ఉన్నప్పటికీ, ఎన్నికల ప్రచారంలో కులాల ప్రస్తావన, కుల సంఘాల సంప్రదింపులు సర్వసాధారణంగా జరుగుతున్నాయి.

**యువతను ఆకట్టుకునేలా ప్రచారం**

ఎన్నికల ప్రచారంలో యువతను ఆకట్టుకునేలా ఎన్నికల ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. యువత సోషల్ మీడియాలో ఎక్కువ సమయం గడుపుతారు కాబట్టి, ఆ ప్లాట్‌ఫారమ్‌లకు అనుగుణంగా ప్రచారం నిర్వహిస్తూ యువతకు ఆసక్తి ఉన్న అంశాలపై (క్రికెట్ కిట్లు, వాలిబల్ కిట్లు..) అభ్యర్థులు దృష్టి సారిస్తున్నారు. పోలింగ్?కు 48 గంటల ముందు ప్రచార కార్యక్రమాలను నిలిపివేసే ప్రక్రియ ఉన్నప్పటికీ సోషల్? మీడియాలో అది ఆగేలా కనబడటం లేదు.

# మద్యం, డబ్బులు పంపిణీ చేస్తే సమాచారం అందివ్వండి..!

- గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు
- మిర్యాలగూడ సిఐ పి. ఎన్. డి. ప్రసాద్

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, వేములపల్లి:** ఈ నెల 14న జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మిర్యాలగూడ సిఐ పి. ఎన్. డి. ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం నల్గొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ భవనం వద్ద మిర్యాలగూడ సిఐ పి. ఎన్. డి. ప్రసాద్, ఎస్ఐ వెంకటేశ్వర్లు తో కలిసి గ్రామ ప్రజలకు స్థానిక సంస్థ ఎన్నికల నేపథ్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ పి. ఎన్. డి. ప్రసాద్ మాట్లాడుతూ... ఎన్నికలలో ఎవరైనా ఎన్నిక ప్రక్రియ కోడ్ ను ఉల్లంఘించిన, అధికారుల విధులకు ఆటంకాలు కలిగించిన చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. గ్రామాల్లో ఎలాంటి విభేదాలు, వర్గపోరు సృష్టించకుండా కలిసిమెలిసి ఉండాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కును ప్రశాంతంగా, స్వేచ్ఛగావినియోగించుకోవాలని సూచించారు. గత ఎన్నికల్లో గొడవలకు కారణమైన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తిరిగి ఇలాంటి ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ ...అభ్యర్థులు మద్యం, డబ్బులు,ప్రోత్సకాలతో ఓటర్లను మభ్యపెడితే వెంటనే పోలీసులకు సమాచారం



అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యత తో ఉంచుతామన్నారు. ఎన్నికల లో ఎలాంటి గొడవలకు తావివ్వకుండా చూడాలని. ఎన్నికల సమయంలో కేసులు నమోదు కావడం మూలంగా భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కోల్పోతారని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఓటుహక్కునువినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా యువత ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. ప్రజలు ఇరు పార్టీల నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు.సోషల్ మీడియాలో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టవద్దని, అలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఉందని మిర్యాలగూడ సిఐ పి. ఎన్. డి. ప్రసాద్ హెచ్చరించారు.

# అభివృద్ధి చేసి చూపిస్తా ఆశీర్వదించండి

- ఎస్ లింగోటం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భీమిడి ప్రదీప్ జీ

**చౌటుప్పల్.డిసెంబర్ 05. క్రైమ్ మిర్రర్:** కాంగ్రెస్ పార్టీ నుండి ఎస్ లింగోటం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గ్రామప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజల నమ్మకాన్ని వమ్ము చెయకుండా గ్రామంలో బాధ్యతయుతమైన పాలన అందిస్తానని, గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని స్వాములవారి లింగోటం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భీమిడి ప్రదీప్ జీ అన్నారు.శుక్రవారం స్వాములవారి లింగోటం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా భీమిడి ప్రదీప్ జీ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భీమిడి ప్రదీప్ జీ మాట్లాడుతూ..గత ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం పేరిట గ్రామ పంచాయతీలను అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిందని విమర్శించారు. ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ పని చేస్తుందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని, అలాంటి గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. ఆలోచనతో ఉన్న వారికి అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తారని అన్నారు. గ్రామాభివృద్ధికి ఎస్ లింగోటం గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే అన్ని రంగాల్లో ముందుండి మీ సమస్యలే నా సమస్యలుగా భావించి నిరంతరం ప్రజాసేవ కొరకు కృషి చేస్తానని



అన్నారు. అధికారం ఉన్న లేకున్నా గ్రామంలోని పేద ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకున్నానని, పేద ప్రజల పిల్లల విద్యకు తన సొంత ఖర్చులతో సహకరించానని తెలిపారు. ప్రజలు తనపై విశ్వాసంతో ఆశీర్వదిస్తే గ్రామంలోని అన్ని రంగాల వర్గాల వారికి అనుకూలంగా సేవలందిస్తానని కుల,మత, జాతి విభేదాలు లేకుండా పనిచేస్తానని,అందరిని సమాన దృక్పథంతో, ప్రతి ఒక్కరికి ఆత్మగౌరవంతో సమాజ సేవ చేస్తానని తెలిపారు. సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేసి చూపిస్తానన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా,సమాజ సేవకు ముందుండి సేవ చేయడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిస్వార్థ రాజకీయాలకు తావు లేకుండా నిస్వార్ధమైన సేవలను అందించడంలో ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తా- ఆదరించండి

- పెదనెమిల సర్పంచ్ అభ్యర్థి కాసోజు సుమలత మదనాచారి

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** గ్రామ ప్రజలు ఆదరిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి మోడల్ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని పెదనెమిల గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కాసోజు సుమలత మదనాచారి అన్నారు.గ్రామ ప్రజల అభివృద్ధి కోసం ఆదరించాలని ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే మందుల సామెల్, రాష్ట్ర నాయకులు జన్నారెడ్డి వివేక్ రెడ్డి ల సహకారంతో అర్హులకు అందేలా చూస్తానని అన్నారు.పెదనెమిల గ్రామాన్ని అభివృద్ధిలో మోడల్ గ్రామంగా మార్చేందుకు నిధులు సమకూర్చి, రహదారులు, తాగునీటి పథకాలు, పాఠశాలల బలోపేతం, విద్యుత్ సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. అధికారుల సమన్వయంతో



నిరుపేదలకు మరిన్ని పథకాలు అమలు చేసి ప్రజల సౌకర్యాలు మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ నిధులు సమర్థవంతంగా వినియోగించి పారదర్శక పాలన అందించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

# లింగరాజుపల్లి గ్రామానికి సేవ చేయడమే నా ఆశయం నన్ను ఆశీర్వదించండి

- బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బొడిగే లింగస్వామి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన బొడిగె లింగస్వామిని సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా బొడిగె లింగస్వామి మాట్లాడుతూ, గ్రామంలో నెలకొన్న టువంటి సమస్యలు



పరిష్కరించేందుకు కృషి చేస్తానని, మంచినీటి కొరత లేకుండా,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య, చెరువు కింది పొలాలకు వెళ్లే రైతులు ఇబ్బంది పడకుండా పెద్ద బిక్షపతి పొలం నుండి చెరువు కట్ట వరకు మట్టి రోడ్డు వేయిస్తాను. అలాగే లింగరాజు పల్లి పొద్దుటూరు గ్రామాలకు వెళ్లేటువంటి రోడ్డు గుంతల మయమై ప్రజలు ఇబ్బంది పడుతున్నారు,ఆ రోడ్డుకి ప్రాబ్లం ఉన్న దగ్గర మట్టి పోయించి గుంతలు పూడ్చేస్తాను, పైపులు వేసి మరమ్మతులు చేపిస్తాను,నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి మన లింగరాజు పల్లి గ్రామాన్ని మండలంలోనే అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలబెడతాను అని అన్నారు.గ్రామపంచాయతీ వార్డు మెంబర్లుగా గంగాధరి వెంకటేష్ బాలగోని నరసింహ బుంగమట్ల జయమ్మ పాండు గొలనుకొండ సత్యమ్మ గంగాపురం రఘుపతి కలిమెర సుదర్శన్ బొడిగ సాంబయ్య ఎర్ర పద్మ కుమార్ లను ఆశీర్వదించి దీవించి మీయొక్కఅమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరుచున్నాను.

# పంట వ్యర్థాలను వ్యవసాయ సేద్యం చేసే భూముల్లో కాల్చవద్దు

- పంట వ్యర్థాలు కాల్చడంతో సేంద్రియ కర్బన శాతం తగ్గుతుంది
- మండల వ్యవసాయ శాఖ అధికారి బండారి శివ

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** మండల పరిధిలోని రైతులు వరికొయ్యలను కాల్చివేయొద్దని నాంపల్లి మండల వ్యవసాయ అధికారి బండారు శివ అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తు రైతులు వరి, పత్తి పంటలు కోసిన తర్వాత పంట వ్యర్థాలను రైతులు



పొలాల్లోనే కాల్చడం వల్ల తీవ్ర వాయు కాలుష్యానికి దారి తీస్తుందని అన్నారు. పంట వ్యర్థాలు కాల్చడం వల్ల భూమిలో సేంద్రియ కర్బనశాతం తగ్గుతుందని అన్నారు. ఈ విధంగా చేయడం వల్ల కొంత కాలానికి నేల నిస్సారంగా మారుతుందన్నారు. భూతాపం వల్ల కరువు పరిస్థితులు తలెత్తుతాయని, వాతావరణంలో కర్బన ఉద్గారాలు పెరిగి అనారోగ్య సమస్యలు వస్తాయని ఆయన తెలిపారు. పంట వ్యర్థాలను డీకంపోజర్ సహాయంతో కుళ్లిపోయేలా చేయవచ్చని మండల వ్యవసాయ శాఖ అధికారి బండారి శివ సూచించారు. పంట కోసిన తర్వాత వ్యర్థాలను భూమిలో దున్నేయాలని, అవి కుళ్లి నేల మరింత సారవంతమవుతుందని అన్నారు.

# గడప - గడప ప్రచార కార్యక్రమం లో పాల్గొననున్న

**ఎమ్మెల్యే వేముల వీరేశం**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నకిరేకల్ నియోజకవర్గంలో ఆదివారం రోజున గ్రామపంచాయతీ ఎన్నికల్లో సందర్భంగా చిట్యాల మండలం వివిధ గ్రామాలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల మద్దతుగా గడప - గడప ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొంటారు పర్యటన వివరాలు :- ఉదయం 7:30 గంటలకు - సుంకనపల్లి గ్రామం ఉదయం 8:00 గంటలకు - గుండ్రంపల్లి గ్రామం ఉదయం 8:30 గంటలకు - ఏపూరి గ్రామం ఉదయం 09:00 గంటలకు - పేరేపల్లి గ్రామం ఉదయం 9:30 - బొంగునుచెరువు గ్రామంఉదయం 10:00 గంటలకు - వెలిమినేడు గ్రామం ఉదయం 10:30 గంటలకు - పిట్టంపల్లి గ్రామం ఉదయం 11:00 గంటలకు - పెద్ద కాపర్తి గ్రామం ఉదయం 11:30 గంటలకు - ఆరెగూడెం గ్రామం మధ్యాహ్నం 12:00 గంటలకు - చిన్నకాపర్తి గ్రామం మధ్యాహ్నం 12:30 గంటలకు - బోయగుబ్బ గ్రామం మధ్యాహ్నం 01:00 గంటలకు - తాళ్ల వెల్లంల మధ్యాహ్నం 01:30 గంటలకు - వెంబయి గ్రామం మధ్యాహ్నం 02:00 గంటలకు ఎలికట్టే గ్రామం మధ్యాహ్నం 02:30 గంటలకు నేరడ గ్రామం మధ్యాహ్నం 03:00 గంటలకు వట్టిమర్తి గ్రామం మధ్యాహ్నం 03:30 గంటలకు వానిపాకల గ్రామం.కావున ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,పత్రిక మిత్రులు పాల్గొనాలి.

# నాకు ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

**బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గంగాపురం లావణ్య హరిశంకర్ గౌడ్**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గొల్నేపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గంగాపురం లావణ్య హరి శంకర్ గౌడ్ ను బలపరచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని,అధికారం లేకున్నా గ్రామ అభివృద్ధి ముఖ్యమని తన సొంత నిధులతో గ్రామ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానని అన్నారు. గ్రామ ప్రజలు మమ్ముల్ని దీవించి ఆశీర్వదించి ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తామని అన్నారు.చేసే పనిలో పట్టుదల మాటలో విశ్వాసం అభివృద్ధి తన ఆశయం అని మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.



# గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్న ఊకే పుష్పలత.

**బిఆర్ఎస్ సిపిఎం జిడిపి కూటమి. 15వ వార్డు అభ్యర్థి..**

**గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థన..**

**రాజకీయ వారసత్వం ఆమె గెలుపుకు బలం.**




**?భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 05:** స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలో భద్రాచలం 15వ వార్డులో బీఆర్ఎస్, సిపిఎం, జిడిపి కూటమి అభ్యర్థి ఊకే పుష్పలత ప్రజల మద్దతుతో ప్రచారంలో దూసుకుపోతున్నారు. బలమైన రాజకీయ కుటుంబ నేపథ్యం, ప్రజలతో ఉన్న మంచి సంబంధాలు ఆమె గెలుపుకు ప్రధాన బలంగా మారాయి.పుష్పలత కుటుంబానికి రాజకీయాలలో సుదీర్ఘ అనుభవం ఉంది. ముఖ్యంగా, ఆమె అత్త ఊకే శాంతమ్మ గతంలో భద్రాచలం ఎంపీపీ (మండల పరిషత్ అధ్యక్షురాలు) గా ఐదేళ్ల పాటు సమర్థవంతంగా సేవలు అందించారు. శాంతమ్మ ఆ పదవిలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుబాటులో ఉండటం వంటి అంశాలు ఇప్పుడు వారి వారసురాలికి కలిసి వచ్చే అంశాలు .కుటుంబ రాజకీయ అనుభవం, ప్రజా సేవలో ఉన్న నిబద్ధత కారణంగా ఊకే పుష్పలతకు 15వ వార్డు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. ఊకే శాంతమ్మ రాజకీయ వారసురాలు గా స్థానికులు ఆమెను తమ ప్రతినిధిగా ఎన్నుకోవడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. ఈ సందర్భంగా పుష్పలత మాట్లాడుతూ మా అత్త ఎంపీపీగా ఉన్నప్పుడు ఈ ప్రాంతానికి చాలా అభివృద్ధి చేశారు. ఇప్పుడు వారి ఆశయాలను కొనసాగిస్తూ, 15వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని అన్నారు. వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించి, ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిస్తానన్నారు .ప్రచారంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ, సిపిఎం నాయకులు గద్దం స్వామి, జిడిపి అధినేత గుండు శరత్ వార్డు మెంబర్లు ఆమెతో పాటుగా 15వ వార్డు ప్రచారంలో ఇంటింటికీ తిరుగుతూ, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలను వివరిస్తున్నారు. బీఆర్ఎస్, సిపిఎం, జిడిపి కూటమి మద్దతుతో ఊకే పుష్పలత ఈ ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీలకు గట్టి పోటీదారుగా నిలిచారు.


# నాలుగవ రోజుకు చేరిన శ్రీ సాయి నగర్ కాలనీ వాసుల ఆందోళన

**హనీ వైన్ షాప్ పక్కన పర్మిట్ రూమ్ కి పర్మిషన్ ఇవ్వద్దని కాలని వాసుల ఆందోళన....**

**ఇళ్ల మధ్య న మరియు ఓపెన్ జిమ్ దగ్గర పర్మిట్ రూమ్ కు పర్మిషన్ ఎలా ఇచ్చారని కాలనీవాసుల ఆందోళన..**

**పట్టించుకోని సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు...**

**దేవరకొండ టౌన్ డిసెంబర్ 05 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ మున్సిపాలిటీలో పరిధిలో డిండి హైవే రోడ్ లో సాయి శివ గార్డెన్ ఎదురుగా హానీ వైన్స్ ఏర్పాటు చేయడమైనది దాని పక్కన ఖాళీ స్థలంలో పర్మిట్ రూములకు అద్దెకి ఇవ్వకూడదని కాలనీవాసులు ప్లాట్ యజమానులైన వనపర్తి మురళి, పోలగోని సురేష్ మరియు ఇతరులకు సాయి నగర్ కాలనీవాసులు బహిరంగ లేఖ ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా శ్రీ సాయి నగర్ కాలనీవాసులు మాట్లాడుతూ.. యజమాన్యాన్ని విజ్ఞప్తి చేసేది ఏమనగా గతంలో మీకు ఇట్టి ప్లాటు అద్దెకు ఇవ్వకూడదని తెలియపరిచిన కానీ మా మాటలు పట్టించుకోకుండా అద్దెకివ్వడం సరైనది కాదని అన్నారు దీనివల్ల నివాస ప్రాంత ప్రజలకు దుర్గంధమైన వాసన రావడం రోజువారిగా ఉదయ సాయంకాల సమయంలో ఓపెన్ జిమ్ చేసే మహిళలకు,యువకులు ఈ కాలనీ వాసులకు ప్రశాంతమైన వాతావరణాన్ని ఆటంకం కలిగించడం జరుగుతుంది రోజువారీగా స్కూలుకు వెళ్లేటువంటి విద్యార్థులకు స్కూల్ బస్సు ఎక్కడ దిగడం అదే ప్రాంతంలో రాకపోకలు ఇబ్బంది కలగడం జరుగుతుంది పూర్తిగా ఈ కాలనీ మొత్తం దుర్గంధమైన వాసనతో కలుషితం కావడం జరుగుతుంది ఈ కాలనీవాసులు ప్రశాంతమైనటువంటి వాతావరణ%శీ%లో జీవించాలంటే తక్షణమే ప్లాట్ యజమానులు అద్దెకు ఇచ్చినటువంటి పర్మిట్ రూము ఏర్పరచుకోవడానికి ఖాళీ స్థలాన్ని విరమించుకోవాలని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు లేనియెడల కాలనీవాసులు మొత్తం కలిసి ఉద్యమం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు దొడ్డి జగతయ,యశోద, నిఖిత, విజయ,లాస్య నాయక్,లలిత,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.






# పిట్లం ఆడపడుచుకు దక్కిన గౌరవం

**పిట్లం క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు నీలకంఠి నారాయణ లోకా లక్ష్మయ్య మనవరాలు నీలకంఠి విజయరంలోక కుమార్తె నీలకంఠి కవితకు అరుదైన గౌరవం దక్కింది.కవితకు అల్లాదుర్గం మండలం ముప్పారం గ్రామానికి చెందిన విట్టల్ తో వివాహం చేశారు.ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ముప్పారం గ్రామానికి సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి కవిత నామినేషన్ వేయడం జరిగింది.ముప్పారం గ్రామంలో కవిత ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు.గ్రామంలో కవిత విజయం తథ్యం అని ముప్పారం గ్రామస్తులు పేర్కొంటున్నారు.స్వాతంత్ర సమరయోధుల కుటుంబాన్ని గౌరవించి కాంగ్రెస్ పార్టీ నాయకులు వారసురాలికి టికెట్ ను ఇవ్వడం ఎంతో సంతోషకరమని కుటుంబీకులు పేర్కొన్నారు.



## సబిత గ్రామ ప్రజల ఆశీర్వాదంతో నామినేషన్ నేనే సరోజన



పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 4 న్యూస్:పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలం సబితం గ్రామం సర్పంచి అభ్యర్థి నూనె సరోజన రమేష్ మీడియాతో మాట్లాడుతూ. అది కేవలం మాటలతో సాధ్యం కాదు, చేతలతోనే సాధ్యం. అందుకే, నిస్వార్థంగా సేవ చేయడానికి, మన గ్రామాన్ని 'ఆదర్శ గ్రామం'గా తీర్చిదిద్దడానికి ఈ సర్పంచ్ ఎన్నికల్లో నేను పోటీ చేస్తున్నాను." ?నాకు ఒక్కసారి అవకాశం ఇస్తే.. మన ఊరి ముఖచిత్రాన్ని మారుస్తాను ?మంచినీటి సమస్య: మన ఊర్లో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందేలా చూస్తాను. డ్రైనేజీ %ఌ% రోడ్లు: అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీలను బాగు చేయించి, సిసి రోడ్లు వేయిస్తాను. ?వీధి దీపాలు: రాత్రి పూట ఊరంతా వెలుగులు నిండేలా, ప్రతి వీధిలో లైట్లు ఏర్పాటు చేస్తాను. ప్రభుత్వ పథకాలు: అర్హులైన ప్రతి పేదవాడికి పెన్షన్లు, ఇళ్లు, రేషన్ కార్డులు అందేలా, ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరిగే పని లేకుండా నేనే బాధ్యత తీసుకుంటాను. యువత విద్య: మన ఊరి బడిని బాగు చేయించి, యువతకు ఉపాధి మార్గాలు చూపిస్తాను. అని అన్నారు.

## ఘనంగా వంగాల బాల నరసయ్య గౌడ్ 15 వ వర్ధంతి

క్రైమ్ మిర్రర్ వలిగొండ: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నెమలి కాల్వ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పారిశ్రామికవేత్త వంగాల బాల నర్సయ్య గౌడ్ 15 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హాజరై పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులు వంగాల వాసుదేవ్ గౌడ్ వంగాల రాజు గౌడ్ వంగాల వెంకన్న గౌడ్ వంగాల రోహిత్ గౌడ్ వంగాల ఆంజనేయులు గౌడ్ వంగాల బిక్షపతి గౌడ్ రమేష్ రేగు మల్లేష్ నిలిగొండ వెంకటేష్ సత్యనారాయణ కాసుల కృష్ణ బంధుమిత్రులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి పైళ్ల రాజ వర్ధన్ రెడ్డి సురుకంటి వెంకట్ రెడ్డి పడమటి మమత నరేందర్ రెడ్డి ఎండి సలీం ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి సంజీవరెడ్డి సత్తిరెడ్డి హరి శంకర్ గౌడ్ వరికుప్పల మల్లేష్ మాజీ సర్పంచులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ యం.హనుమంత రావు



చౌటుప్పల్. డిసెంబర్ 05. క్రైమ్ మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఫేజ్-3 లో భాగంగా చౌటుప్పల్ మండలం పరిధిలోని చిన్న కొండూరు, పంతంగి గ్రామాలలోని నామినేషన్ కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ యం. హనుమంత రావు స్వయంగా ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు. శుక్రవారం నామినేషన్ల ప్రక్రియ చివరి రోజు కావడంతో నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న రద్దీని, ఏర్పాట్లను ఆయన నిశితంగా గమనించారు. చౌటుప్పల్ మండలంలోని చినకొండూరు, పంతంగి క్లస్టర్ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించి నామినేషన్ల ప్రక్రియ పనితీరును పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేయడానికి చివరి రోజు కావడంతో అధిక సంఖ్యలో అభ్యర్థులు తరలివచ్చి వరుసలో నిలబడి ఉన్నారు కాబట్టి చాలా జాగ్రత్తగా నామినేషన్లను స్వీకరించాలని అధికారులకు సూచించారు. సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ వేయడానికి వచ్చి వరుసలో ఉన్న అభ్యర్థులందరికీ చివరి వ్యక్తి నుండి మొదటి వ్యక్తి వరకు నంబర్ల వారీగా టోకెన్లను ఇచ్చి ఎంత సమయమైనా చివరి అభ్యర్థి వరకు నామినేషన్లను తీసుకోవాలని అధికారులకు తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసే అంతవరకు కేంద్రాల వద్ద భద్రతను పటిష్టం చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. సాయంత్రం 5 గంటల తర్వాత గ్రామ పంచాయతీ కార్యాలయం చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేసి, లోనికి ఎవరూ రాకుండా పటిష్టమైన బందోబస్తు నిర్వహించాలని కలెక్టర్ పోలీసు అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఎమ్మార్వో వీరబాయి, ఎంపీడీవో సందీప్ కుమార్, ఏసీపీ మధుసూదన్ రెడ్డి, సీఐ మన్మథ కుమార్ అధికారులు, ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టివేత

చౌటుప్పల్.డిసెంబర్ 05.క్రైమ్ మిర్రర్: చౌటుప్పల్ మీదుగా ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్న పశువులను చౌటుప్పల్ పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. ఎస్ఐ ఉపేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... శుక్రవారం మధ్యాహ్నం సుమారు రెండు గంటల ప్రాంతంలో బొర్రలగూడెం దగ్గర వాహనాలు పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా టాటా బొలెరో బి.ఆర్ నెంబర్ ఏపీ 39 వీబీ 1823 నెంబర్ గల వాహనంలో పైన పచ్చిమిర్చి, క్యాబేజీ బస్తాలు అమర్చి వాటి కింది భాగంలో గోవులను తరలిస్తుండగా అనుమానంతో తనిఖీ నిర్వహించగా అందులో 12 పశువులు ఉన్నాయని తెలిపారు.పశువులను తుని సంతలో కొనుగోలు చేసి బహదూర్పుర హైదరాబాద్ తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు.తుని గ్రామం, పాయకరావుపేట విశాఖపట్నం జిల్లాకు చెందిన వాహనం డ్రైవర్ గింజలి నాగు ( 27), సురేంద్ర లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ఉపేందర్ రెడ్డి తెలిపారు.



## తిరుపతి పద్మశాలి నిత్య అన్నదాన సత్రం కోశాధికారిగా దేవరకొండ వాసి తిరందాసు కృష్ణయ్య

శుభాకాంక్షలు తెలియజేసిన బాసర అన్న సత్రం కార్యదర్శి సిరిపోతు శ్రీరాములు..



దేవరకొండ టౌన్ డిసెంబర్ 5 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:దేవరకొండ పట్టణానికి చెందిన మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్, మాజీ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు తిరందాసు కృష్ణయ్య తిరుపతి పద్మశాలి నిత్య అన్నదాన సత్రమునకు కోశాధికారిగా నియమింపబడ్డారు. అందుకు వారికి పలువురు పద్మశాలి సంఘాల నేతలు.. మరియు బాసర నిత్య అన్న సత్రం కార్యదర్శి సిరిపోతు శ్రీరాములు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిరిపోతు శ్రీరాములు మాట్లాడుతూ... దేవరకొండ వాసి అయిన తిరందాస్ కృష్ణయ్య స్నేహశీలి సౌమ్యుడు ఆయనను తిరుపతి నిత్య అన్న సత్రం కోశాధికారిగా నియమించడం చాలా సంతోషంగా ఉందని వారు ఇంకా ఎన్నో పదవులు అధిరోహించాలని మనస్పూర్తిగా కోరుకుంటూ నా యొక్క శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత



చౌటుప్పల్. డిసెంబర్ 05. క్రైమ్ మిర్రర్ : ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని శుక్రవారం చౌటుప్పల్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం చౌటుప్పల్ మండల పరిధిలోని కొయ్యలగూడెం జాతీయ రహదారిపై పోలీసులు విధులు నిర్వర్తిస్తుండగా మధ్యాహ్నం 02:00గంటల సమయంలో కొయ్యలగూడెం రోడ్డు నందు మద్యం అక్రమంగా తరలిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం రాగా సీఐ మన్మధకుమార్ ఆదేశాల మేరకు వెంటనే కొయ్యలగూడెం రోడ్డునకు వెళ్లి అక్కడ వాహనాలు తనిఖీ చేస్తుండగా బైక్ నెంబర్ ఏపీ 20 ఏఎల్ 2409 గల వాహనాన్ని తనిఖీ చేయగా అందులో మద్యం 8పీఎం 12 బాటిల్స్ గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కోడ్ నిబంధనను పాటించకుండా ఎలాంటి అనుమతులు లేకుండా మద్యాన్ని తరలిస్తున్న చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామానికి చెందిన ఉడుగు వంశీ కృష్ణ ( 27) అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మద్యం బాటిల్లను మహాలక్ష్మి వైన్స్ కొయ్యలగూడెం నందు కొనుగోలు చేయటంతో పాటు వాటికి సంబంధించిన బిల్లు కూడా లేదన్నారు. మద్యం బాటిల్స్ ను, బైక్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి అక్రమమద్యం కేసులను నమోదు చేయడం జరిగిందన్నారు.

# శంకర్ పల్లి మండలంలో రికార్డ్!

- పర్వేద గ్రామ పంచాయతీలో ఏకగ్రీవ ఎన్నిక
- సర్పంచ్‌గా ఎన్మతల సురేందర్ గౌడ్ ఏకగ్రీవం



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్ పల్లి మండల పరిధిలోని పర్వేద గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అరుదైన రికార్డు నమోదైంది. గ్రామాభివృద్ధి ధ్యేయంగా, పర్వేద గ్రామ ప్రజలంతా ఏకతాటిపై నిలిచి, తమ గ్రామ సర్పంచ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో ఎన్మతల సురేందర్ గౌడ్ సర్పంచ్ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామానికి చెందిన వివిధ వర్గాల ప్రజలు, రాజకీయాలకు అతీతంగా సురేందర్ గౌడ్‌ను బలపరిచారు. గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి పోటీ లేకుండా ఏకగ్రీవ నిర్ణయం తీసుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూతన సర్పంచ్‌గా ఎన్నికైన ఎన్మతల సురేందర్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, అందరి సహకారంతో పర్వేద గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ ఏకగ్రీవ తీర్మానం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలిచింది.

# గంధంగూడలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహాపడి పూజ



**గండిపేట(క్రైం మిర్రర్):** అయ్యప్ప స్వామి నామస్మరణతో గంధంగూడ గ్రామం మారుమోగింది. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ గంధంగూడలో అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహాపడిపూజ అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపాల్ గురుస్వామి, నవీన్ గురుస్వామి, బాబు గురుస్వామి, అశోక్ గురుస్వామి ఆధ్వర్యంలో పూజా విధానాలను నిర్వహించారు. అలాగే రమేష్, రాజు, సాయి, శ్రీనివాస్, అంకం శ్రీనివాస్, అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములు ఆలపించిన భక్తిగీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ఏర్పాటు చేసిన భిక్ష కార్యక్రమంలో స్థానిక ప్రాంతాలకు చెందిన అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# దీవించి ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా

- బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పసల అన్నా మేరీ శౌరి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన పసల అన్నా మేరీ శౌరి ని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు లైబ్రరీ ఏర్పాటు పద్మశాలి కమిటీ హాలు వడ్డెర కులం కమిటీ హాలు స్మశాన వాటిక స్థానపు గదులు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కెసిఆర్ కిట్టు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేయడం జరిగింది. మరొకసారి అవకాశం ఇస్తే పెండింగ్లో ఉన్న మిగతా పనులన్నీ పూర్తి చేస్తానని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వార్డ్ మెంబర్లుగా చిత్రకంటి బాలరాజు కడివేరి యాదగిరి మల్లం మహేష్ పల్లె మల్లేశ మల్లం అండాలు నాగిళ్ల మమత పిట్టల కుమార్ చిన్నబత్తిని అనిల్ బూడిద పాపయ్య కూచి మల్ల మాధవి ఎడవల్లి జ్యోతి గట్టు పాపయ్య లను గ్రామ ప్రజలందరూ ఆశీర్వదించి మీ యొక్క అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరడమైనది.

# డాన్ బోస్కో కళాశాలలో వృక్తృత్వ పోటీలు



**చండూరు, క్రైమ్ మిర్రర్:** స్థానిక డాన్ బోస్కో కళాశాల యందు విద్యార్థులకు వృక్తృత్వ పోటీలను శుక్రవారం నిర్వయించారు. నేడు శాస్త్ర సాంకేతిక రంగాలలో వస్తున్న మార్పులను విద్యార్థులకు పరిచయం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రిన్సిపాల్ డాక్టర్ ఫాదర్ విల్సన్ అధ్యక్షతన ఏఐ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్సీ అనే అంశం పై ఈ పోటీని నిర్వహించడమైనది. దీనికి ముఖ్య అతిధిగా డాన్ బోస్కో సంస్థల ఆధిపతి ఫాదర్ థామస్ సెంటియాగో హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఒక ఫలంలో కొన్ని విత్తనాలు మాత్రమే ఉంటాయని, ఒక్కో విత్తనం ద్వారా కొన్ని వేల ఫలాలు లభిస్తాయని, ఈరోజు ఈ సంస్థలో అభ్యసించే ఒక్కో విద్యార్థి భవిష్యతులో వేల విజయాలను అందుకునే ఆధునిక శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో, సమాజానికి అద్భుతమైన సేవలందించాలని కొనియాడారు. విద్యార్థులు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ సమాజానికి ఎంతో అవసరమని, విద్య,వైద్య, రక్షణ మరియు అనేక విభాగాలలో అత్యున్నత సేవలంధిస్తుందని, దాని యొక్క మనుగడ , పనితీరు సమాజానికి ఉపయోగపడేవాటికి ఉపయోగించి, మానవులు చేయలేని కఠినమైన విధులను నిర్వహించుకోవాలని లేని యెడల వాటి దుర్వినియోగం మానవాలికి ఎనలేని నష్టాలను తెచ్చిపెడుతుందని వివరించారు. ఈ పోటీలలో ప్రధమ బహుమతి ప్రణయ్, ద్వితీయ బహుమతి కార్తీక్ మరియు జువేరియా,తృతీయ బహుమతి అభిషేక్ మరియు కాన్సోలేషన్ బహుమతి సాయితేజ గెలుచుకోవడమైనది. వారికి ముఖ్య అతిధి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడమైనది. ఈ కార్యక్రమంలో కలశాల కరస్పాండెంట్ ఫాదర్ రాజేష్ , ఫాదర్ మరియన్న, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు

- డీఎస్పీ శ్రీనివాసరెడ్డి
- ఇతర రాష్ట్రాల ధాన్యం రాకుండా ఆరు చెక్‌పోస్టులు
- గ్రామపంచాయతీ ఎన్నికల భద్రత పకడ్బందీ: 77 సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా
- అనుమతి లేకుండా దాన్యం తీసుకొని రాష్ట్రంలోకి రాకండి": కోదాడ డీఎస్పీ హెచ్చరిక



**కోదాడ డిసెంబర్ 05 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ నియోజకవర్గంలో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోదాడ సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతల ఏర్పాట్లు, ఎన్నికల నిర్వహణ, అక్రమ రవాణాపై విషయాలు పై జిల్లా ఎస్పీ ఆదేశాల నేపథ్యంలో, ఇతర రాష్ట్రాల నుండి అనుమతి లేకుండా ధాన్యం రాష్ట్రంలోకి ప్రవేశించకుండా ఆరు ప్రధాన చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ చెక్‌పోస్టుల వద్ద 24 గంటలపాటు పోలీస్ సిబ్బంది నిఘా కొనసాగిస్తూ, అన్ని వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్టు వివరించారు. అనుమతి లేకుండా లేదా సరైన పత్రాలు లేకుండా రాష్ట్రంలోకి ధాన్యం రవాణా చేసే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్టు డీఎస్పీ తెలిపారు. ఇప్పటివరకు ఏడు లారీలు, ఒక ట్రాక్టర్‌పై కేసులు నమోదు చేసినట్టు వెల్లడించారు. సివిల్ సప్లయ్స్ శాఖతో దగ్గరగా సమన్వయం చేస్తూ అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతున్నట్టు చెప్పారు. మరెవరు అనుమతి లేకుండా ధాన్యం రవాణా చేస్తే క్షమించేది లేదని, వెంటనే కేసులు నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ఇక ఎన్నికల నేపథ్యంలో తీసుకున్న చర్యలను వివరించిన డీఎస్పీ, సూర్యాపేట జిల్లాలో జరుగుతున్న రెండు, మూడు విడతల గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా, శాంతియుతంగా నిర్వహించేందుకు సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసినట్టు తెలిపారు. కోదాడ నియోజకవర్గం మొత్తం 120గ్రామపంచాయతీలను పరిశీలించగా, వీటిలో 77 గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించి, అదనపు బలగాలను మోహరింపజేసి, నిఘాను పెంచినట్టు అన్నారు. ప్రజల్లో ఎన్నికలపై, శాంతిభద్రతలపై అవగాహన పెంచేందుకు పోలీస్ శాఖ వినూత్న చర్యలు చేపట్టిందని చెప్పారు. పోలీసుల కళాజాత బృందం గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు చట్టపరమైన అవగాహన, ఎన్నికల నిబంధనలు, అక్రమ రవాణాపై శిక్షలు వంటి అంశాలపై చైతన్యం కల్పిస్తున్నట్టు వివరించారు. ప్రజల సహకారంతోనే శాంతి భద్రతలు మరింత బలపడతాయని, అందరూ చట్టాలను గౌరవించి పోలీసులకు సహకరించాలని డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో నేర చర్యలను అరికట్టేందుకు పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని, ఎలాంటి ఘటన జరిగిన వెంటనే చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక పహారా బృందాలు, మొబైల్ పార్టీలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఎన్నికల కాలంలో గానీ, సాధారణ రోజుల్లో గానీ, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మరోసారి డీఎస్పీ స్పష్టం చేశారు.

# నన్ను ఆశీర్వదించి గెలిపించండి

- అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా
- కరిమికొండ అశోక్ స్వప్న



**కొయ్యలగూడెం డిసెంబర్ 5, (క్రైమ్ మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి):** కొయ్యలగూడెం గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించండి, అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో నేను చూపిస్తాను అని సర్పంచ్ అభ్యర్థి కరమికొండ అశోక్ స్వప్న అన్నారు. ప్రస్తుతం మన గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ చాలా ఇబ్బందికరంగా ఉన్నది, నేను గెలిచిన తర్వాత మన గ్రామంలో మొత్తం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను తీసుకువచ్చి రోడ్డుపై చుక్క నీరు ప్రవహించకుండా చూసే బాధ్యత నాది మరియు స్కూళ్లలో విద్యార్థినీ, విద్యార్థులకు టాయిలెట్స్, వాటర్ సమస్యలు లేకుండా చూస్తాను, మన గ్రామంలో మహిళా సంఘాలు అధికంగా ఉన్నందున ప్రత్యేకంగా మహిళల కోసం ఒక భవనాన్ని నిర్మిస్తాను. గ్రామంలో అవసరం ఉన్నచోట సిసి రోడ్లు వేయిస్తాను మరియు గ్రామంలో యువతకు ఉపాధి కల్పించే దిశగా ముందడుగు వేస్తాను అని ఆమె అన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇంటింట ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి స్నేహ

**లిమార్పు కోసం నూతన టెక్నాలజీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా**

**కోదాడ డిసెంబర్ 05 క్రైమ్ మిర్రర్:** కోదాడ: మండల పరిధిలోని గణపవరం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి బల్గూరి స్నేహ శుక్రవారం నిర్వహించారు గ్రామపంచాయతీ ఎన్నికల్లో తనను ఎన్నుకోవాలని ఆమె గడపగడపకు అభ్యర్థించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణపవరం గ్రామంలో నూటికి నూరు శాతం అక్షరాస్యత సాధించడమే నా లక్ష్యమని ఆమె తెలిపారు ప్రతి ఇంటిలో అక్షరం ఆరోగ్యం ఆర్థిక అభివృద్ధి దిశగా పనిచేసే మీ అందరి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు గ్రామంలో నెలకొని ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ మీ పిల్లలకు భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తానని అలాగే ప్రతిరోజు ఉదయం సాయంత్రం ఇంగ్లీష్ గణితం కంప్యూటర్ కోడింగ్ లను సరళమైన పద్ధతుల్లో నేర్పించేందుకు తన వంతు కృషి చేస్తానని గతంలో అంబేద్కర్ ఆశయ సాధన ఫౌండర్ చైర్మన్ గా పనిచేసి ఎంతో మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తు అందించిన అనుభవం ఉందని తెలిపారు ముఖ్యంగా గ్రామములో ఉన్న కుటుంబాలలో ప్రతి ఒక్కరికి ఆరోగ్యకరమైన వాతావరణం కోసం కృషి చేస్తానని ఆరోగ్యం లేని అభివృద్ధి వ్యర్థమని గ్రామాభివృద్ధికి హార్దిక వనరులు సమకూర్చుకొని గ్రామాభివృద్ధికి పాటుపడతానని తెలిపారు తనను గెలిపిస్తే



గ్రామంలో ఉన్న ముస్లిం బజార్ నుండి చెరువు కట్ట వైపు దాకా డబల్ లైన్ బ్రిడ్జి, నాయుడుల బజారు నుండి చెరువు కట్ట వరకు కొత్త బ్రిడ్జి గణపవరం చెరువును మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధికి కుచేస్తానని ,సొసైటీ ఆఫీసు నుంచి సాకలి బజారు మీదుగా కూచిపూడి వరకు రోడ్డు నిర్మాణం, గ్రామంలో నెలకొని ఉన్న కాల్వకట్ల పునర్ధరణ నీటిపారుదల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో సానికొమ్ము తరుణ్ కుమార్ రెడ్డి, శాంకోరి గురవయ్య, గాయం కరుణాకర్ రెడ్డి, పొశం కృష్ణయ్య ,మంచూరి చెన్నారెడ్డి, అమరబోయిన లక్ష్మయ్య, గణమూర్తి జానీ పాషా శ్రీనివాసచారి ముసిని శ్రీనివాస్ పిడమర్తి కాంతారావు పెడమర్తి అబ్రహం, బండి మధు, పిడమర్తిరాంబాబు, చిన్న కోటయ్య పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ప్రచారంలో దూసుకెళ్తున్న నాగర్ గూడ సర్పంచ్ అభ్యర్థి తాళ్ల సువర్ణ శ్రీనివాస్ గౌడ్



**క్రైమ్ మిర్రర్ షాబాద్:**షాబాద్ మండల పరిధిలోని నాగర్ గూడ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థులు ఇంటింటి ప్రచారాన్ని జోరుగా నిర్వహిస్తున్నారు. నాగర్ గూడ సర్పంచ్ అభ్యర్థిగా తాళ్ల సువర్ణ శ్రీనివాస్ గౌడ్ ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఇప్పటికే తాళ్ల సువర్ణ శ్రీనివాస్ గౌడ్ వెంబడి భారీ ఎత్తున్న గ్రామ ప్రజలు తరలివస్తున్నారు. ఈ సందర్భంగా తాళ్ల సువర్ణ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..... నాగర్ గూడ సర్పంచ్ గా పోటీ చేస్తున్నామని నాగర్ గుడా ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించి ఒక్క అవకాశాన్ని కల్పించాలని వారు కోరుతున్నారు ఒక్కసారి అవకాశం కల్పిస్తే ఎప్పుడు నాగర్ గూడలో ప్రజల సమస్యలపై పోరాడి సమస్యలను పరిష్కరిస్తానని అలాగే నాగర్ గుడా ప్రజలకు సేవ చేయడానికి ఎల్లవేళలా కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి తాళ్ల సువర్ణ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు నాగర్ గూడా గ్రామ పంచాయితీలో ఉన్న సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని ముఖ్యంగా నాగర్ గుడా గ్రామపంచాయతీలో వీధిలైట్లు డ్రైనేజీ, రోడ్డను నిర్మిస్తానని సర్పంచ్ అభ్యర్థి తాళ్ల సువర్ణ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

**ఈ నేపథ్యంలో నాగర్ గూడా గ్రామ ప్రజలు మాట్లాడుతూ......**

తాళ్ల సువర్ణ శ్రీనివాస్ గౌడ్ అనే వ్యతి ప్రజల్లో ఉండీ ఎప్పుడంటే అప్పుడు పిలిస్తే పలికే వ్యక్తి తాళ్ల సువర్ణ శ్రీనివాస్ గౌడ్ అని కాబట్టి తాళ్ల సువర్ణ శ్రీనివాస్ గౌడ్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడం చాలా సంతోషమని తెలిపారు. తాళ్ల సువర్ణ శ్రీనివాస్ గౌడ్ రాజకీయంలోకి రాకముందే నాగర్ గూడా గ్రామంలో తన సొంత నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాడని అధికారంలో ఉంటే నాగర్ గూడా గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాడని అందుకే గ్రామ ప్రజలు ముక్తా కంఠంతో తాళ్ల సువర్ణ శ్రీనివాస్ గౌడ్ కు మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తాళ్ల సువర్ణ శ్రీనివాస్ గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని నాగర్ గుడాను అన్ని విధాల అభివృద్ధి లో ముందు ఉంచుతామని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో నాగర్ గుడా మాజీ సర్పంచ్ ఈదుల కృష్ణ గౌడ్, ఈదుల సుధాకర్ గౌడ్ , వార్డ్ మెంబర్స్ మరియు టేకులపల్లి శ్రీను, టేకులపల్లి రాఘవేంద్ర స్వామి, తాళ్ల నవీన్ గౌడ్, తాళ్ల రాఘవేంద్ర గౌడ్, బేగరి పెంటయ్య, గుర్రం వేణు, ప్రశాంత్ గౌడ్, సత్తిని వెంకటయ్య, గుర్రం చంద్రకాంత్, దాసరి విట్టల్ గ్రామ ప్రజలు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జానమ్మ బుచ్చాలు ను గెలిపించాలంటూ పెద్ద ఎత్తున ప్రచారరం

**గ్రామ మౌలిక సదుపాయాల పరిష్కారానికి కృషి**



**కోదాడ డిసెంబర్ 05 క్రైమ్ మిర్రర్ :** కోదాడ: మండల పరిధిలోని గణపవరం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పిడమర్తి జానమ్మ బుచ్చాలు శుక్రవారం గ్రామములు పెద్ద ఎత్తున ఇంటింటికి ప్రచారం చేస్తూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో తనను ఎన్నుకోవాలని ఆమె గడపగడపకు అభ్యర్థించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణపవరం గ్రామంలో నెలకొని ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు తెలంగాణ రాష్ట్ర నీటిపారు గల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థానిక శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు గణపవరం గ్రామపంచాయతీలో పెద్ద ఎత్తున మెజారిటీతో ప్రజలు గెలిపించినట్లయితే ఉత్తంకుమార్ రెడ్డి , పద్మావతి రెడ్డి కానుకగా ఇద్దామని తెలిపాయి ఈ కార్యక్రమంలో ఇర్ల నారపురెడ్డి అంచూరి శ్రీధర్ రెడ్డి, గోపాలకృష్ణ, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో మాదిగ ఉన్నతాధికారులు, టాసా ఉపాధ్యక్షులను సన్మానించిన మాదిగ సంఘాల నాయకులు

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పిజీడీన్ స్టడీస్ గా నియమితులైన డాక్టర్ కే. బీ. ఈశ్వరి, తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్ అసోసియేషన్ (టాసా) ఉపాధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ జె. కమలాకర్ లను శుక్రవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పిస్ ) నాయకులు, వివిధ పార్టీలలో ఉన్న మాదిగ నాయకులు కలసి షాలువా, పుష్ప గుచ్చాలతో ఘనంగా సన్మానించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మాదిగ విద్యార్థులకు, ఉద్యోగులకు, అధ్యాపకులకు, కార్మికులకు ఉన్నతాధికారులు అండగా నిలవాలని కోరారు. అదే సమయంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, వివిధ పార్టీలలో ఉన్న మాదిగ నాయకులు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న మాదిగ సామాజిక వర్గాల అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి అండగా ఉంటారన్నారని తెలిపారు. విశ్వ విద్యాలయం మాదిగ సామజీక వర్గాలు అధికారులు, ఉద్యోగులు, కార్మికులకు ఎమ్మార్పిస్ నాయకులు ఎప్పుడు అండగా ఉంటారని ఎమ్మార్పిస్ రాష్ట్ర నాయకులు వనం నర్సింహా మాదిగ హామీ ఇచ్చారు. విశ్వ విద్యాలయంలో మాదిగ అధికారులు, ఉద్యోగులు, కార్మికుల పట్ల పక్ష వైఖరి అవలంభిస్తే సహించభోమన్నారు. కే. బీ. ఈశ్వరి, డాక్టర్ జే. కమలాకర్ లను సన్మానించిన వారిలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు వనం నరసింహ మాదిగ, క్యాసారం శంకర్ రావు మాదిగ, నాన్నగారి రామచందర్ మాదిగ, బీసీ ఎస్సీ ఎస్టీ చైతన్య వేదిక చైర్మన్ కె. హరినాథ్, కాంగ్రెస్ పార్టీ మైలార్ దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు నత్తి ధనుంజయ, సీనియర్ నాయకులు పలుగు చెరువు మహేష్, పి. జీవన్ దాస్, అనుముల జాన్ పాల్, గోల్కొండ యాదయ్య, నవ జ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షుడు మంగలారం శ్రీనివాస్, బీ ఆర్ ఎస్ నాయకులు ఎడ్ల కాడి సూర్యం, వీర్లపల్లి నవీన్ కుమార్, జర్నలిస్టు సంఘాల నాయకులు అప్పారెడ్డి గూడెం భీమయ్య, పి. వెంకటేష్, ఎం. బాలసుబ్రమణ్యం, ఆరింట్ల విశాల్, సురేష్, రాధాకృష్ణ, వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎం. రాజు లు పాల్గొన్నారు.



# నేడు దేవరకొండకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాక

- బహిరంగ సభ ప్రాంగణం, హెలిప్యాడ్ స్థల నిర్మాణం ఏర్పాట్లను పరీక్షించిన ఎమ్మెల్యేలు...
- సీఎం దేవరకొండ పర్యటన విజయవంతం కావడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలి...
- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్...

**దేవరకొండ టౌన్ డిసెంబర్ 05 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:**శనివారం రోజు దేవరకొండలో జరగనున్న ప్రజాపాలన%-%ప్రజా విజయోత్సవాల బహిరంగ సభ ప్రాంగణం, హెలిప్యాడ్ స్థల నిర్మాణం మరియు ఇతర ఏర్పాట్లను దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూదన్ రెడ్డి ,అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ తో కలిసి శుక్రవారం రోజు పర్యవేక్షించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.. సభకు ప్రజలు భారీగా హాజరయ్యే దృష్ట్యా కుర్చీలు, త్రాగునీరు వంటి అవసరమైన సదుపాయాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని అధికారులను సూచించారు.సభ డయాస్ సహా అన్ని తాత్కాలిక నిర్మాణాలపై పలు మార్గదర్శకాలు ఇవ్వడం జరిగింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవరకొండ పర్యటన విజయవంతం కావడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు



సీఎం చేతుల మీదుగా శంకుస్థాపనలు చేస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ముఖ్య నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానికుడు సత్తిరెడ్డికే అజ్జిలాపురం ప్రజల మద్దతు

- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అడుగు జాడల్లో ఎలిమినేటి

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):**మండలంలోని అజ్జిలాపురం గ్రామ ప్రజలు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బలపరిచిన ఎలిమినేటి సత్తిరెడ్డికి ప్రజలు మద్దతుగా నిలిచారు.. స్థానికంగా ఉంటూ, ఎమ్మెల్యే అండదండలతో ఇప్పటికే ప్రజలకు తన వంతు సహాయాన్ని అందిస్తూ, ప్రజల మన్ననలు పొందుతున్నారు సత్తిరెడ్డి.. పదవులు లేనప్పటికి ప్రజలకు ఏదో ఒక రకంగా, ప్రభుత్వ కార్యాలయాల ద్వారా, నాయకుల ద్వారా సమస్యలు తీరుస్తున్నారు సత్తిరెడ్డి.. గ్రామం చిన్నదైనప్పటికి బిఆర్ఎస్ పార్టీ నుండి ఇద్దరు, కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు చొప్పున అభ్యర్థులు సర్పంచ్ భరిలో ఉన్నారు.. కాంగ్రెస్ పార్టీ అంటూ మరో వ్యక్తి నామినేషన్ వేసినప్పటికి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాత్రం సత్తిరెడ్డికి మద్దతును ప్రకటించారు. ఇక ఎమ్మెల్యే అభిమానులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు సత్తిరెడ్డిని గెలిపించాలి అంటూ, గ్రామంలో జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు.. స్థానికంగా లేకుండా, కేవలం ఆర్థిక బలంతో ప్రజలను కొనుగోలు చెయ్యవచ్చనే సిద్ధాంతానికి, అజ్జిలాపురం గ్రామ ప్రజలు స్వస్తి చెప్పే విధంగా ఉన్నారనే చెప్పుకోవాలి.. గ్రామంపై కనీస అవగాహన లేకుండా, డబ్బుతో అభిమానాన్ని కొనుగోలు చెయ్యగలము అనడం పొరపాటనే చెప్పాలి.. గ్రామ



సమస్యలు తెలియకుండా, కనీసం ప్రజల పేర్లు, వారు ఉంటున్న గల్లీలు కూడా తెలియని వ్యక్తులు, వలస వచ్చి గ్రామ రాజకీయాన్ని ఏలాలి అనుకోవడం హాస్యాస్పదం.. డబ్బుతో కొనలేని అభిమానం ఉంటుందని బహుశా వారికి తెలియకపోవచ్చు.. నిత్యం ప్రజల్లో కలివిడిగా ఉంటూ, పదవి లేకున్నా ప్రజల అవసరాలను తీరుస్తున్న సత్తిరెడ్డికి అజ్జిలాపురం ప్రజలు జై కొడుతున్నారు.. అధికార పార్టీ అండదండలు, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవతో సత్తిరెడ్డి గెలుపు గ్రామ అభివృద్ధికి పునాదులు అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.. డబ్బు, మందు, బహుమతులకు లొంగి ప్రజా క్షేత్రంలో మెదులుతున్న నాయకున్ని దూరం చేసుకోవద్దని అంటున్నారు అనుభవజ్ఞులు.. ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని, ఎలిమినేటి సత్తిరెడ్డి ప్రజలను కోరుతున్నారు..

# ఇరిగేషన్ అధికారికి వినతిపత్రం అందజేత

- కాల్వ పూడ్చిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలి...
- వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి

**చౌటుప్పల్.డిసెంబర్ 05. క్రైమ్ మిర్రర్ :** లక్కారం ఫీడర్ ఛానెల్ పేరు తో మల్కాపురం తెప్పల చెరువు నుండి గత ఉమ్మడి రాష్ట్ర మంత్రి దివంగత ఎలిమినేటి మాధవరెడ్డి హయాంలో తవ్విన వరద కాలువని తెప్పల చెరువు కింది భాగం ఇండస్ట్రీయల్ పార్క్ ఏరియా లో కాలువ పూడ్చివేసిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని శుక్రవారం వ్యవసా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఇరిగేషన్ ఈ ఈ మనోహర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ... గతంలో ఉన్న విదంగా కాలువ ఉండాలని పూడ్చివేసిన వారి పై చట్ట పరమైన చెర్యలు తీసుకొని మల్లి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. మల్కాపురం, కైతాపురం, లక్కారం, చౌటుప్పల్ లకు ఈ గొలుసు కట్ట ద్వారా పై చెరువులు మొత్తం ఈ వరద కాలువ ద్వారానే నిండిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఇటీవల వచ్చిన వర్షాలకు ఈ



వరద కాలువ ద్వారానే ప్రస్తుతం ఈ నాలుగు చెరువులు నిండకుండా లాగా ఉన్న విషయం గుర్తు చేశారు. కాబట్టి కాలువ పూడ్చిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని వినతిపత్రం ద్వారా ఇరిగేషన్ అధికారులను కోరారు . ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్ర సేన రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, మునుగోడు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కంచరకుంట్ల రామ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోపన బోయిన మహేష్ యాదవ్ లు ఉన్నారు.



# ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పటిష్ఠ భద్రత

**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):-** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవరకొండ పర్యటన నేపథ్యంలో భాగంగా హెలిప్యాడ్, సభా ప్రాంగణం, విఐపి పార్కింగ్, పబ్లిక్ పార్కింగ్ లను పరిశీలించి ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ అన్నారు.దముఖ్యమంత్రి పర్యటనలో బందోబస్తుగా ఒక ఎస్పీ, ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, 10 మంది డీఎస్పీలు, 36 మంది సిఐలు, 115 మంది ఎస్ఐలు, సిబ్బందితో కలిపి మొత్తం 1250 మందితో పటిష్ట బందోబస్తు, భద్రతా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సభకు ఎలాంటి వాంఛనీయ సంఘటన జరగకుండా, హెలిపాడ్ నుండి కాన్వాయ్ లో పబ్లిక్ మీటింగ్ కి వచ్చే వరకు, బందోబస్తును రోడ్ ఓపెనింగ్ పార్టీలు, రోఫ్ పార్టీలు, పెట్రోలింగ్ టీములు, ట్రాఫిక్ డైవర్షన్, పికేటింగ్, రూఫ్ టఫ్ సెంట్రిలు, బాంబ్ స్క్వాడ్ మరియు డాగ్ స్క్వాడ్ టీములు, క్విక్ రెస్పాన్స్ టీములు, పార్కింగ్ బందోబస్తును ఏర్పాటు చేసి సెక్టార్లుగా విభజించి,ఆయా సెక్టార్లకు డీఎస్పీలను ఇన్‌చార్జీలుగా నియమించడం జరిగిందన్నారు. పబ్లిక్ మీటింగ్ కి వచ్చే ప్రజలకు విఐపిలకు ప్రత్యేకంగా ఏడు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసి, రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ప్రవేశ మార్గాలు అనుగుణంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం బందోబస్తుకు వచ్చిన సిబ్బందికి, పోలీస్ అధికారులకు బందోబస్తు గురించి పలు చూచనలు తెలిపుతూ, సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశాలలో అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని, పక్కాగా విధులు నిర్వర్తించాలని ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని, సభ పూర్తి అయ్యేవరకు పటిష్ఠ భద్రత కల్పించాలని ఎస్పీ ఆదేశించారు.

# సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో గ్రామాలల్లో రూట్ మార్చ్ నిర్వహిస్తున్న రక్షక భటులు

**చేవెళ్ల (క్రైమ్ మిర్రర్) డిసెంబర్ 5:** గ్రామ పంచాయతీ ఎన్నికలం%-%2025 సందర్బంగా , మోయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు సమగ్రంగా కొనసాగేందుకు పోలీసులు



ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో మోయినాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పవన్‌కుమార్ రెడ్డి పర్యవేక్షణలో, పోలీసు సిబ్బందితో కలిసి అమ్డాపూర్ , శ్రీరామ్ నగర్, కేతిరెడ్డి పల్లి గ్రామాల్లో రూట్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా, ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా, ఎన్నికలను స్వేచ్ఛగా మరియు శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీసులు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. గ్రామాల్లో పర్యటన చేస్తూ ప్రజల చేతిలో చట్టం ఉందని, అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ పవన్‌కుమార్ రెడ్డి హెచ్చరించారు.

# ప్రకృతి ప్రతీకారమా మనిషి స్వయంకృతాపరాధమా







**అభివృద్ధి పేరిట విధ్వంసం స్వార్థంతో భవిష్యత్తు అంధకారం**

**అనంతపురం, డిసెంబర్ 05(క్రైమ్ మిర్రర్):** మనిషి పురోగతికి పరుగులు తీస్తున్నాడు. ఎత్తైన భవనాలు నిర్మిస్తూ, ఆకాశాన్ని తాకే కలలు కంటున్నాడు. కానీ విచారకరమేమిటంటే, ఈ 'అభివృద్ధి' మాటున భూమిని విపరీతంగా దోచుకుంటూ, మనకు జీవం ఇచ్చిన ప్రకృతినే నాశనం చేస్తున్నాడు. మనం నేడు ఎదుర్కొంటున్న అతివృష్టి (అధిక వర్షాలు), అనావృష్టి (కరువు), భయంకరమైన వరదలు, వడగాలులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు... ఇవేవీ ప్రకృతి మనపై చూపుతున్న కోపం కాదు. ఇవన్నీ మన స్వార్థానికి, నిర్లక్ష్యానికి ప్రతిఫలాలు. ప్రకృతిని మనం భాగస్వామిగా చూడకుండా, కేవలం వినియోగించే వస్తువుగా చూస్తున్నాం. అదే ఇప్పుడు విపత్తుల రూపంలో మన కళ్ళ ముందు విధ్వంసం సృష్టిస్తోంది.

**భయపెట్టే వాస్తవాలు ః మన భవిష్యత్తు ఎక్కడికి ?**

గత మూడు దశాబ్దాలలో భారతదేశంలో ప్రకృతి విపత్తుల కారణంగా 80,000 మందికి పైగా మరణించారు. దాదాపు రూ. 50 లక్షల కోట్లకు పైగా ఆర్థిక నష్టం వాటిల్లింది. ఈ గణాంకాలు పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉందో తెలియజేస్తున్నాయి. ప్రపంచంలో ప్రకృతి విపత్తులకు అత్యంత ప్రభావిత దేశాలలో భారత్ నాలుగో స్థానంలో ఉంది. వందేళ్లలో సగటు ఉష్ణోగ్రత 1.2శ్రీ%జ% పెరగడం, వేడి తరంగాలు, వర్షాల అసమతుల్యత, ఊహించని వరదలు... ఇవన్నీ కూడా మనిషి సృష్టిస్తున్న వినాశకానికి నిదర్శనాలు. ఈ సంఖ్యలు కేవలం లెక్కలు కావు, మనిషి చేస్తున్న తప్పిదాలకు సాక్ష్యాలు. ప్రకృతిని మనం నాశనం చేస్తే, అది మన జీవనాధారాన్నే నాశనం చేస్తుంది.

**మనిషి చేస్తున్న విధ్వంసకర పనులు**

అడవుల నరికివేత: ఏటా 15 లక్షల హెక్టార్ల అడవులు నరికివేయబడుతున్నాయి. అడవులు తగ్గితే వర్షాలు తగ్గుతాయి అనే సత్యాన్ని మనం విస్మరించాం. కాలుష్యం: ఢిల్లీ, హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలు కాంక్రీట్ అడవులుగా మారి కాలుష్యాన్ని విపరీతంగా పెంచుతున్నాయి, ఊపిరాడకుండా చేస్తున్నాయి. నీటి సంక్షోభం : భూగర్భ జలాలు 30% తగ్గిపోయాయి.

ప్లాస్టిక్ విషం : లక్షల టన్నుల ప్లాస్టిక్ భూమిని, నదులను, సముద్రాలను విషపూరితం చేస్తోంది.

భూమిని దోచుకునే పనిలో పడ్డాం కానీ, దాన్ని తిరిగి సారవంతం చేసే బాధ్యతను పూర్తిగా మరిచిపోయాం.

**ప్రకృతి కోపానికి మొదట బలి అయ్యేది అన్నదాతే**

వాతావరణంలో అకస్మాత్తుగా వచ్చే మార్పులకు అందరికంటే ఎక్కువగా నష్టపోయేది మన రైతన్నే. సకాలంలో వర్షం లేకపోవడం, ఒక్కసారిగా ముంచెత్తే వరదలు, పంట నష్టం, రుణభారం, నిరాశ... ఇవన్నీ రైతు జీవనాన్ని నాశనం చేస్తున్నాయి.

ఇది కేవలం రైతు సమస్య కాదు మనందరి నిర్లక్ష్యానికి శిక్ష. రైతు బతకాలంటే ప్రకృతి బతకాలి. ప్రకృతిని నాశనం చేస్తే మనిషికి మనుగడ ఉండదు అని ప్రతి ఒక్కరూ గ్రహించాలి.

**మార్పు మనలోంచే రావాలి**

ప్రకృతిని కాపాడటం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత. ఇప్పటికైనా మేల్కొకపోతే భవిష్యత్తు అంధకారమే.

**మనం ఆచరించవలసిన కొన్ని చర్యలు:**

హరిత ఉద్యమంలో భాగం కావాలి: ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి, దాన్ని పెంచి పెద్ద చెట్టుగా మార్చాలి. కేవలం నాటడం కాదు, దానిని కాపాడుకోవడం మన బాధ్యత.

ప్లాస్టిక్ నిషేధం: ప్లాస్టిక్ సంచులు, ప్యాకేజింగ్‌ను పూర్తిగా నిషేధించాలి. తిరిగి వాడుకోదగిన వస్తువులకు అలవాటు పడాలి.

నీటి సంరక్షణ: ప్రతి ఇంట్లో వర్షపు నీటి నిల్వ (రెయిన్ హార్వెస్టింగ్) గుంతలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి. దీనివల్ల భూగర్భ జలాలు పెరుగుతాయి. నదులు, చెరువులను కాపాడడం ద్వారా భవిష్యత్తు తరాలకు నీటి భద్రత సాధ్యమవుతుంది.

సుస్థిర శక్తి: సౌరశక్తి, పవనశక్తి వంటి పునరుత్పాదక శక్తి వినియోగాన్ని పెంచాలి. అప్పుడే పర్యావరణానికి హాని కలగకుండా అభివృద్ధి సాధ్యమవుతుంది. సేంద్రీయ వ్యవసాయం: భూమి ఆరోగ్యాన్ని కాపాడే పద్ధతులను అమలు చేయాలి. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, జీవ ఎరువులు, సేంద్రీయ వ్యవసాయ విధానాలను ప్రోత్సహించాలి.

ప్రకృతిపై మనిషి ఆధిపత్యం చెలాయించాలనుకోవడం కాదుబీ ప్రకృతిని ప్రేమించడం, పరిరక్షించడం మరియు ప్రకృతితో కలిసి జీవించడం నేర్చుకోవాలి. అప్పుడే భావితరాలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించగలం.

**నేచర్ లేనిదే ఫ్యూచర్ లేదు.**

**జి. అజయ్ కుమార్ వ్యవసాయ నిపుణులు**



## బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామ గ్రామానికి చెందిన బిజెపి పార్టీ నాయకులు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారని డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి తెలిపారు. శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో నేటి వరకు అహంకారపూరిత పాలన సాగిందని, గ్రామాభివృద్ధి కుంటుపడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆశీర్వాదంతో విద్యావంతులు సర్పంచ్,వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్నారని, వారిని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించి గ్రామాభివృద్ధికి అర్రూరు గ్రామ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం బిజెపి పార్టీ నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరిన మాజీ ఉపసర్పంచ్ కాలేరు రాంచందర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి మరియు డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి తోనే సాధ్యమవుతుందని, బిజెపి గ్రామాభివృద్ధికి సహకరించకపోగా, విభేదాలకు తావిస్తున్న పార్టీగా గ్రామంలో పేరుపొందిందని, పార్టీలో ఇమడలేక అర్రూర్ గ్రామాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని వాకిటి అనంతరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ వార్డు సభ్యుల గెలుపు కోసం సాయశక్తుల కృషి చేస్తామని, గ్రామాభివృద్ధికి పాటుపడతామని ఈ సందర్భంగా ఆయన ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్, సర్పంచ్ అభ్యర్థి సుక్క ముత్యాలు, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కొణితాల కర్ణాకర్, జినుకల మల్లయ్య, మెడిగ గణేష్,అబ్బు, పోలేపాక నరసింహ, బందారు చిన్న నరసింహారెడ్డి,కొప్పుల బాలరాజ్,సురుకంటి నాగార్జున రెడ్డి,నల్ల సత్తయ్య,గుండెగాని రాములు,పిట్టల సుధాకర్,వేముల అనిల్ కుమార్, పొలగళ్ల మత్స్యగిరి, సుక్క స్వామి,శివరాత్రి బాలరాజు,శివరాత్రి సారయ్య,పందిరి సంపత్,దామెర అనంతచారి,బత్తిని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్లో పలుచోట్ల ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన ఆర్డీవో..

**దేవరకొండ టౌన్ డిసెంబర్ 05 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** శుక్రవారం రోజు దేవరకొండ ఆర్ డి ఓ డివిజన్లో పలుచోట్ల ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు. స్థానిక ఎన్నికలలో భాగముగా శు క్రవారం చందంపేట మండలము గాగిల్లాపురం గ్రామ పంచాయితీలోని నామినేషన్ ప్రక్రియ విధానాన్ని పరిశీలించిన రాజస్వ మండలాధికారి దేవరకొండ, వారి వెంట తహశీల్దార్ చందంపేట , మరియు సంబంధిత సిబ్బంది ఉన్నారు



## లక్ష్మంపల్లి లో మెగా పేరెంట్స్ సమావేశం

**శెట్టూరు, డిసెంబర్ 05(క్రైమ్ మిర్రర్):** శెట్టూరు మండలంలోని లక్ష్మంపల్లి పంచాయతీలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు మెగా పేరెంట్స్ మీటింగ్ 3.0 కార్యక్రమంను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో జనసేన పార్టీ తరపున జనసేన నాయకులు లక్ష్మణ్, రాజగోపాల్, తెలుగుదేశం పార్టీ నాయకులు బుజ్జప్ప, మరిస్వామి, ఖాదర్ వలీ, వీరభద్ర, స్కూల్ కమిటీ చైర్మన్ బాబు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు, టీచర్స్ పాల్గొనడం జరిగినది. ఇందులో భాగంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు,ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది అన్నారు.

